




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, మార్చి 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# బడ్జెట్‌పై మాటల యుద్ధం

## శాసనసభలో బడ్జెట్‌పై హరీశ్‌రావు, భట్టి మధ్య ఢీ అంటే ఢీ

**ఆర్థిక మాంద్యం కాదు.. మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్**

**ఆర్థిక విధ్వంసం చేసిన మీరా విమర్శించేది?: భట్టి వి**

**ఆర్థిక మాంద్యం కాదు.. మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్**

**అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో మాజీ మంత్రి హరీశ్ ధ్వజం**

**అంతా తనకే తెలుసనుకునే సీఎం.. అజ్ఞానంతో ఆదాయం దిగజారింది**

**పాలన చేతకాక నెగెటివ్ రిజల్ట్.. బడ్జెట్ అంకెలు, లెక్కలన్నీ ఉత్తవే**

**ఆరు గ్యారంటీలకు దిక్కులేదు గానీ.. అందాల పోటీలా?**

**అబద్ధాలకు ఆస్కార్ ఇస్తే.. సీఎం రేవంత్‌రెడ్డికే వస్తుంది**



హైదరాబాద్: ఆర్థిక మాంద్యంతో ఆదాయం తగ్గిందని ప్రభుత్వం చెబుతోందని.. కానీ ఇది పాలకుల బుద్ధి మాంద్యమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యుడు టి.హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "ఇచ్చిన హామీలను అమలు చేసే దిక్కులేదు, వాటికి సరిపడా ఆదాయం లేదని ప్రభుత్వమే చెప్తోంది. ఆదాయం ఎందుకు లేదంటే ఆర్థిక మాంద్యం అంటోంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉంటుంది? ఇది ఆర్థిక మాంద్యం కాదు.. పాలకుల బుద్ధిమాంద్యం. అంతా తనకే తెలుసు అనుకునే సీఎం అజ్ఞానం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం దిగజారింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థిక మాంద్యం మాటెత్తుకున్నారు.."అని పేర్కొన్నారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ పక్షాన శాసనసభలో సుదీర్ఘంగా మాట్లాడారు. వివరాలు హరీశ్‌రావు మాటల్లోనే...

### ఇది దిగజారుడు రాజకీయం

రాష్ట్ర ఆదాయం తగ్గిపోవటంతో భూములను తెగనమ్మి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొన్ని భూములమ్మితేనే గగ్గోలు పెట్టిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రూ.50 వేల కోట్లు లక్ష్యంగా ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారు. ఇది దిగజారుడు రాజకీయం కాదా? పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రైజింగ్ తెలంగాణ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు గానీ, అందాల పోటీలు నిర్వహిస్తారట.

### రాష్ట్రంలో అన్ని వ్యవస్థల విధ్వంసం..

రాష్ట్రంలో వ్యవసాయ విధ్వంసం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హైడ్రా విధ్వంసం వల్ల పేద, మధ్య తరగతి జనం గుండె ఆగి చనిపోతున్నారు. రియల్ ఎస్టేట్ కుప్పకూలి రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సరైన తిండి లేక హాస్టళ్లలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. మా హయాంలో గురుకులాల సంఖ్యను 289 నుంచి 1,020కి పెంచి బలోపేతం చేస్తే.. ఇప్పుడు వాటి లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చారు. దీనితో క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది.

### అన్ని వర్గాలను మోసం చేశారు

గతేడాది రూ.2,91,159 కోట్లుగా గొప్పగా చెప్పుకున్న బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ కాదని నేను అప్పుడే చెప్పాను. రివైజ్డ్ బడ్జెట్ అంకెల్లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపటం ద్వారా అదే నిజమని తేలింది. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అన్నారు. ఇప్పుడు పేదల రక్తమాంసాలు పిండి

(మిగతా 2వ పేజీలో)



# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా: సీఎం చంద్రబాబు

**నేడు నారా దేవాన్ష్ పుట్టినరోజు**

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం**

**అన్న ప్రసాద కేంద్రంలో ప్రసాదాల వితరణ**

**24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనేనన్న ముఖ్యమంత్రి**

సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల

(మిగతా 2వ పేజీలో)

# న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు

**ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో నగదు లభ్యం**

**అది లెక్కల్లో చూపని అక్రమ సొమ్మేనని అంటున్న అధికారులు**

**జడ్జి తీరుపై తీవ్రంగా స్పందించిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా**

**అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**

**అంతర్గత విచారణ ప్రారంభించిన కొలీజియం**

**అవినీతికి పాల్పడినట్లు తేలితే శాశ్వతంగా వేటు పడే అవకాశం**

**ఈ నెల 14న సొమ్ము దొరికితే 20 దాకా విధులకు హాజరైన యశ్వంత్ వర్మ**

**దాదాపు వారం రోజులపాటు గోప్యంగా ఉంచిన అధికారులు**

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. ఇదంతా లెక్కల్లో చూపని అక్రమ నగదేనని అధికారులు చెబుతున్నారు. సాక్షాత్తూ న్యాయమూర్తి ఇంట్లో భారీగా సొమ్ము లభించడం రాజకీయంగా పెనుదుమారం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తీవ్రంగా స్పందించారు. యశ్వంత్ వర్మపై బదిలీ వేటు వేయాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అవినీతికి పాల్పడి అక్రమంగా నగదు కూడబెట్టినట్లు విచారణలో తేలితే యశ్వంత్ వర్మను పదవి నుంచి తొలగించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. అయితే, ఆయన ఇంట్లో ఎంత నగదు దొరికిందనే సంగతి అధికారులు ఇంకా బయటపెట్టలేదు. ఈ నెల 14వ తేదీన



(మిగతా 2వ పేజీలో)



# తక్కువ వడ్డీకే రుణాలివ్వండి

**నాబార్డు చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ**



# హిందీ ఏ భాషకూ పోటీ కాదు.. రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం: అమిత్ షా

**భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా విభజన వచ్చిందన్న అమిత్ షా**

**ఇకపై ఎంత మాత్రం అలా జరగనివ్వబోమన్న అమిత్ షా**

**తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే తమిళంలో మెడికల్, ఇంజినీరింగ్ విద్య అందిస్తామని హామీ**

# యాప్స్ దందాలపై ఈడీ నజర్!

**ఇన్‌ఫ్లూయన్సర్లతో లావాదేవీలపై అధికారుల ఆరా**

**పంజగుట్ట, మియాపూర్ ఠాణాల నుంచి కేసుల వివరాల సేకరణ**

**'టార్గెట్ సజ్జనార్' క్యాంపెయినింగ్ మొదలుపెట్టిన బెట్టింగ్ మాఫియా**



హైదరాబాద్: బెట్టింగ్ యాప్ నిర్వాహకులు– ఇన్‌ఫ్లూయన్సర్ల మధ్య భారీ స్థాయిలో మనీలాండరింగ్ జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే పంజగుట్ట పోలీసుస్టేషన్‌లో 11 మందిపై, మియాపూర్ ఠాణాలో 25 మందిపై నమోదైన కేసులపై లోతుగా ఆరా తీస్తోంది. ప్రాథమిక ఆధారాలు లభించిన తర్వాత కేసు నమోదు చేసి, నిందితులను నోటీసులు జారీ చేసి విచారించనుంది. సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన 'హ్యాష్ ట్యాగ్ సే నో టు బెట్టింగ్ యాప్స్'తోనే ఈ కథ మొదలైంది. దీంతో ప్రస్తుతం బెట్టింగ్ మాఫియా ఆయనకు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో ప్రచారం మొదలెట్టింది. ఈ బెట్టింగ్ మాఫియా దందా మొత్తం వ్యవస్థీకృతంగా సాగుతోంది. వీళ్లు అమాయకుల నుంచి కొల్లగొట్టిన సొమ్ములో దాదాపు 50 శాతం తమ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లూయన్సర్లకు ఇస్తున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎవరి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు చేసిన లింకు ద్వారా అయితే ఏఏ పంటర్ తమ యాప్‌ను యాక్సెస్ చేశారనేది నిర్వాహకులు తెలుసుకుంటున్నారు.

# వివేకానంద మెడికల్ సెంటర్ ఆధ్యాత్మిక కేంద్రం

# ఆరోగ్య నిలయం మొత్తంగా ఒక వైద్య ఆలయం

## నాణ్యమైన వైద్యంతో అందిస్తుంది భారతీయ జీవనతత్వం





యాదాద్రి వార్త ప్రతినిధి గణేష్ సాగర్ : హయత్ నగర్ లోని వివేకానంద మెడికల్ సెంటర్ ని వీరపట్నం రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకారిని సూరంపల్లి హరిదాస్ తదితర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది క్లినిక్ లా లేదు అని ఒక సంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రంగా ఉందని పేర్కొన్నారు. క్లినిక్ లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం, గో ఆధారిత సహజమైన వస్తువులు అందుబాటులో ఉంచడమే కాకుండా , ఆరోగ్య ప్రదాత శ్రీ ధన్వంతరి స్వామి దర్శన సౌకర్యం కుటుంబాలకు ఎంతో ధైర్యం చేకూరుస్తుందని అన్నారు. కల్తీ లేని ఫుడ్ ప్రోడక్ట్ ప్రజలకు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నో జిల్లాల నుంచి వస్తున్న పేషెంట్లకు మెడికల్ సెంటర్ ఒక ధైర్యం అని అన్నారు. మెడికల్ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ రమేష్ మీ కొనియాడారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్. రియాల్టర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్., రమేష్ చారి తదితరులు మెడికల్ సెంటర్ ని సందర్శించారు.

# నిబంధనలును బేకతార్ చేస్తున్నా.. వి సి, మరియు రిజిస్టర్?

నలుగురు ఐ టి ప్రొఫెసనల్ ఉద్యోగులను నియమించారు. కేవలం ఒక అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుడిని నియమించడని ఈ నియామకం జరిపినట్లు తెలుస్తుంది. తండ్రి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా చేస్తున్న టీచింగ్ విభాగం నుండే ఈ నియామకాలు జరిగాయి. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కోడ్ ను ఉల్లంగించి నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నకిలీ ఎక్స్పిరియన్స్ సర్టిఫికెట్ తో ఉద్యోగంలో చేరినట్లు పత్రికల్లో రావడం జరిగింది. నకిలీ ఎక్స్పిరియన్స్ సర్టిఫికెట్లతో ఉద్యోగంలో చేరిన ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కు అంత ప్రాముఖ్యత ఏంటీ? పత్రికల్లో వచ్చినా వి సి మరియు రిజిస్ట్రార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఆ వ్యక్తికే కీలకమైన మూడు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పదవులు కట్టబెట్టడంలో మతాలబు ఏంటీ? రిక్రూట్మెంట్ సెల్ అంటూ లేని పదవి సృష్టించి మరీ ఆ పదవి అంటగట్టడానికి అసలు ఉద్దేశం ఏంటీ? 2022 లో జరిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల్లో భారీ అవినీతి జరిగినట్లు ఇప్పటికే అనేక ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరాయి ఈ నియామకాల సమయంలో ప్రస్తుత వి సి రిజిస్ట్రార్ ఉండగా ప్రస్తుత అసిస్టెంట్ రిజిస్ట్రార్ (టీచింగ్ ఎష్టబ్లిష్మెంట్) గానే ఉన్నాడు. అయితే కొత్తగా నియమితులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నియామక ఉత్తర్వులు పోస్ట్ ద్వారా వారి చిరునామకు మరియు సంబంధిత కార్యాలయాలకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాల్సింది ఉండగా ఇప్పటికీ పంపలేదు అంతేగాక అనేకమందికి తన వాట్సాప్ ద్వారా పంపించాడు అనే

సమాచారం ఉంది. అయితే రిజిస్టర్ పోస్ట్ ద్వారా నియమితులైన వారికి మరియు సంబంధిత కార్యాలయాలకు ఎందుకు పంపలేదు? వ్యక్తిగత వాట్సాప్ నుండి నియమితి ఉత్తర్వులు ఎందుకు పంపించాడు? వాట్సాప్ ద్వారా పంపించడంలో అసలు మతలబు ఏంటీ? ఏదిఏమైనా సదరు అసిస్టెంట్ రిజిస్ట్రార్ నియామకంతో పాటు పనితీరు కూడా ప్రశ్నర్తకంగా ఉందనే చెప్పాలి... కాంట్రాక్టు ఐ టి ప్రొఫెషనల్ ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం నెలకు 40,000/- జీతంగా నిర్ణయించారు. అయితే ఉత్తర్వులకు విరుద్ధంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుకి నెలకు 54,000/- చెల్లిస్తూ బిల్లులు ట్రేజరికి పంపించారు.చ వాస్తవానికి కాంట్రాక్టు టీచింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ బోర్డు తీసుకున్న నిర్ణయాలు ఐ టి ప్రొఫెషనల్ కు వర్తించదు దానికి సంబంధించి యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తరవులలో కేవలల టీచింగ్ అసోసియేట్స్, ఫిసికల్ డైరెక్టర్ మరియు గంటల లెక్కన చేసే టీచర్స్ కు మాత్రమే అది వర్తిస్తుందని స్పష్టంగా పేర్కొనడం జరిగింది అయితే యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తర్వులు యూనివర్సిటీ అధికారులకే అర్థం కాకపోవడం విచిత్రమే!.. “అంతేగాక ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుడిని అందరికీ భిన్నంగా విధులు అప్పగించారు”!!... కళాశాలల్లో నియమితులైన వారికి బోధనా విధులు కేటాయించిగా ఒకరికి మాత్రం బోధనా విధులు లేకుండా ప్రధాన పరిపాలనా భావనంలో విధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన పరిపాలనా భావనంలో ఐ టి ప్రొఫెషనల్ కి ఎలాంటి పని ఉండదని కేవలం కరోనా సమయంలో అనారోగ్యం భారినపడి ఆరోగ్యం సరిలేని కారణంగా తండ్రీకి తోడుగా రోజు కార్యాలయానికి వచ్చి సాయంత్రం తండ్రీతోపాటు ఇంటికి వెళ్ళేవాడని కానీ ఇప్పుడు.. “ఐ టి ప్రొఫెషనల్ అనే ఉద్యోగం కట్టబెట్టి తండ్రి ఉంటున్న కార్యాలయంలోనే నియమించారనే విమర్శలు వస్తున్నాయి”... అంతేగాక ఈ నియామకానికి ప్రభుత్వం నుండి గానీ ప్రభుత్వ ఆర్థిక శాఖ నుండి గానీ ఎలాంటి అనుమతిలేదు. ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి లేకుండా వచ్చే బిల్లులు అనుమతించవద్దని ట్రేజరీకి మరియు అన్ని ప్రభుత్వ ఆర్థిక శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఈ తప్పుడు బిల్లు అనుమతించే విషయమై తాడేపల్లిగూడెం ఎస్టివో కు ఫోన్ చెయ్యగా కేవలం బిల్లుకు సరిపడ డబ్బులు యూనివర్సిటీ ఖాతాలో ఉన్నాయా లేదా అని చూసుకునే వరకే తన విధి అని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది...!! తప్పుడు బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన భాద్యత ఎస్టివోకు లేదా...?? ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదా..?? లేదన్నప్పుడు ఆర్థిక శాఖ అనుమతి లేదని, ప్రభుత్వపరమైన మంజూరు లేదని, ఆప్కాస్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ల మరియు ఇంకొందరి జీతాలు రెండు నెలలుగా ఎందుకు చెల్లించలేదు...?? అనుమతించలేదు...?? చిన్న చిన్న ఉద్యోగులు నెలైతే వచ్చే కొద్దిపాటి జీతంతో బ్రతికే వారికి యూనివర్సిటీ లో మూడు నెలలుగా జీతాలు లేక ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతున్నారు...!! అక్రమ పద్ధతిలో వాళ్ళను నియమించిన అప్పటి రిజిస్ట్రార్ ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ పైన చర్యలు ఉండవా..?? శిక్ష తప్పు చేసిన వాళ్ళకా లేకా ఉద్యోగాల్లో నియమిస్తే వచ్చి ఉద్యోగం చేసిన వాళ్ళకా..?? ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు

నగదు లభించగా, ఈ నెల 20దాకా ఆయన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించడం గమనార్హం. వారం రోజులదాకా విషయం బయటకు రాలేదు.

### అగ్నిప్రమాదంతో బయటపడ్డ నగదు

ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని అధికారిక నివాసంలో జస్టిస్ యశ్వంత్ వర్మ తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 14వ తేదీన రాత్రి సమయంలో ఆ ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి 11.30 గంటల సమయంలో యశ్వంత్ వర్మ కుటుంబ సభ్యులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఢిల్లీ ఫైర్ సర్విసు సిబ్బందితోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంటలను అర్పివేశారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లేరు. మంటలను ఆర్పిన తర్వాత గదులను తనిఖీ చేస్తుండగా, ఓ గదిలో భారీగా నోట్లకట్టలు ఉన్నట్లు గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఢిల్లీ హెూంశాఖకు తెలియజేశారు. నగదు వివరాలను తెలియజేస్తూ ఒక రిపోర్టు అందజేశారు. హెూంశాఖ ఈ రిపోర్టును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించింది. ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అక్రమ నగదు లభించడాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా తీవ్రంగా పరిగణించారు. ఆయన నేతృత్వంలో సుప్రీంకోర్టు కొలీజియం గురువారం సమావేశమైంది. యశ్వంత్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. వాస్తవానికి యశ్వంత్ వర్మ 2021లో అలహాబాద్ హైకోర్టు నుంచే బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. తాజా వివాదం నేపథ్యంలో యశ్వంత్ వర్మ శుక్రవారం విధులకు హాజరు కాలేదు. ఆయనపై సుప్రీంకోర్టు కొలీజియం అంతర్గత విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. కేవలం బదిలీతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కొలీజియంలోని కొందరు సభ్యులు సూచించినట్లు సమాచారం. యశ్వంత్ వర్మ వ్యవహార శైలిపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ నుంచి కొలీజియం వివరణ కోరింది. తాజా వివాదంపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం విచారణ ప్రారంభించారు. యశ్వంత్ వర్మ విషయంలో తప్పుడు వార్తలు, పుకార్లు ప్రచారంలోకి వస్తున్నా యని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ స్వతంత్రంగా నిర్ణయం తీసుకున్నామని, విచారణతో దీనికి సంబంధం లేదని స్పష్టంచేసింది. పూర్తి విచారణ తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలియజేసింది.

### పదవి నుంచి తొలగించవచ్చా?

న్యాయమూర్తులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే శాశ్వతంగా పదవి నుంచి తొలగించాలంటూ 1999లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. హైకోర్టు జడ్జిపై ఫిర్యాదు అందితే తొలుత ప్రధాన న్యాయమూర్తి విచారణ ప్రారంభించాలి. సదరు జడ్జి నుంచి వివరణ కోరాలి. జడ్జి ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందకపోయినా లేక లోతైన దర్యాప్తు అవసరమని భావించినా అందుకోసం అంతర్గత కమిటీని నియమించాలి. ఆరోపణలు నిజమేనని కమిటీ దర్యాప్తులో తేలితే.. పదవికి రాజీనామా చేయాలంటూ జడ్జిని ఆదేశించాలి. శాశ్వతంగా పదవి నుంచి తొలగించడానికి అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ పార్లమెంట్‌కు సిఫార్సు చేయాలి. అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్ ఆమోదిస్తే జడ్జి పదవి ఊడినట్లే.

### ఫైర్ సిబ్బందికి నగదు దొరకలేదు: డీఎఫ్ఎస్ చీఫ్

జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో తమ సిబ్బందికి ఎలాంటి నగదు దొరకలేదని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్(డీఎఫ్ఎస్) చీఫ్ అతుల్ గార్గ్ శుక్రవారం చెప్పారు. అగ్నిప్రమాదం జరిగినట్లు ఈ నెల 14న రాత్రి 11.35 గంటలకు కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చిందని, తమ సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి మంటలు ఆర్పివేశారని అన్నారు. 15 నిమిషాల్లో ఈ ప్రక్రియ ముగిసిందన్నారు. వారికి నగదేమీ దొరకలేదన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మను బదిలీ చేయాలని కొలీజియం నిర్ణయించడం పట్ల పలువురు సీనియర్ న్యాయవాదులు విస్మయం వ్యక్తంచేశారు. తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న జడ్జిని మరో కోర్టుకు బదిలీ చేయడం ఏమిటని అడ్వొకేట్ వికాస్ సింగ్ ప్రశ్నించారు. ఆయనతో వెంటనే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. అవినీతిపై కఠినంగా వ్యవహరించాల్సిన వృత్తిలో ఉన్న వ్యక్తి అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఏమిటని అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, పూర్తి నిజాలు బయటపెట్టాలని మరో అడ్వొకేట్ రాకేశ్ ద్వివేది చెప్పారు. యశ్వంత్ వర్మ తప్పు చేసినట్లు రుజువైతే చట్టప్రకారం శిక్షించాలని సూచించారు. యశ్వంత్ వర్మ వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం పూర్తి పారదర్శకంగా, నిజాయతీగా పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు సీనియర్ లాయర్ ఇందిరా జైసింగ్ వెల్లడించారు. ఈ నెల 14న నోట్ల కట్టలు దొరికితే ఈ నెల 21న విషయం బయటపడడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ కొలీజియం సిఫార్సు చేయడాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం వ్యతిరేకించింది. తమ హైకోర్టు చెత్తకుండీ కాదని తేల్చిచెప్పింది. పనికిరాని చెత్తను ఇక్కడికి తరలిస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ మేరకు బార్ అసోసియేషన్ ఒక తీర్మానం ఆమోదించింది. వివాదానికి కేంద్ర బిందువుగా మారిన జస్టిస్ యశ్వంత్ వర్మ 1969 జనవరి 6న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హన్స్‌రాజ్ కాలేజీలో బీకాం(ఆనర్స్), మధ్యప్రదేశ్‌లోని రేవా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ డిగ్రీ పూర్తిచేశారు. 1992 ఆగస్టు 8న అడ్వొకేట్‌గా న్యాయవాద వృత్తి ఆరంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1న అదే కోర్టులో శాశ్వత జడ్జిగా ప్రమాణం చేశారు. 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అక్రమ నగదు లభ్యం కావడం నిజంగా ఆందోళనకరమైన అంశమని సీనియర్ అడ్వొకేట్, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ అన్నారు. న్యాయ వ్యవస్థలో అవినీతిని ఎంతమాత్రం సహించడానికి వీల్లేదని చెప్పారు. న్యాయ వ్యవస్థలో అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా న్యాయమూర్తుల నియామకాన్ని మరింత పారదర్శకంగా మార్చాలని అభిప్రాయపడ్డారు. జడ్జిలను చాలాచాలా జాగ్రత్తగా నియమించాలని పేర్కొన్నారు. అవినీతి అనేది మొత్తం సమాజానికే కీడు చేస్తుందని హెచ్చరించారు. దేశంలో అవినీతి తగ్గుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అవినీతి పెరిగిపోతోందని కపిల్ సిబల్ స్పష్టంచేశారు.





## తుమ్మలపల్లి మోహన్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దేవరకొండ మార్చి 21 వార్త మిర్రర్ : హైదరాబాదులోని గచ్చిబౌలిలో గల ఆవాస్ హోటల్లో దేవరకొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి మోహన్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నేతలు తుమ్మలపల్లి మదన్ మోహన్ రెడ్డి తుమ్మలపల్లి కృష్ణమోహన్ తుమ్మలపల్లి లీల రవికాంత్ రేట్లు లు ఈ కార్యక్రమంలో పాల్గొని తుమ్మలపల్లి మోహన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. వారితోపాటు ముదిగొండ మాజీ ఎంపీటీసీలు జీవన్ రెడ్డి బిక్కు నాయక్ సోషల్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు కాసారం మాజీ సర్పంచ్ నోముల యాదయ్య తదితరులు ఉన్నారు.




## ప్రజాపాలనలో విద్యారంగానికి నిధుల కొరత..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 21 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోవడంతో సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున బస్టాండ్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యలో జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగానికి తక్కువ నిధులు కావాలనే రేవంత్ రెడ్డి సర్కారు కేటాయిస్తుందన్నారు. 23 వేల నూట ఎనిమిది కోట్లు రూపాయలు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ కు సంబంధించింది 8 వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.57 % మాత్రమే నిధులు కేటాయించారన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాలు యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే 30% నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతాయి అన్నారు రాను రాను విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రినీ కేటాయించ లేదు పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేసి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్ రెడ్డి, నాయకులు సాగర్, అజయ్, మల్లేష్, సాయి,చందు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా ఓయూ ఇంజనీరింగ్ కళాశాల సింపోజియంలు ప్రారంభం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 21 ...ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని వివిధ విభాగాలలో వేరువేరు పేర్లతో జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్టివల్ (సింపోజియం) ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా విద్యార్థులు పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. పోటీలు శుక్రవారం ప్రారంభమై రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సింపోజియం లను అధ్యాపకులతో సంబంధం లేకుండా ఆయా విభాగాల విద్యార్థులే అధ్యాపకులు కేవలం సలహాదారులుగా వ్యవహరిస్తారని విద్యార్థులు వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలు, పరిశోధనల అనుభవాలను ఒక వేదికపై తీసుకువచ్చేందుకు ఈ సింపోజియంలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.



# జిహెచ్ఎంసి కార్పోరేటర్లకు సమానంగా ఎమ్మెల్యేకు కూడా జిహెచ్ఎంసి నిధులపై సమాన హక్కులు

**అవగాహన లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెస్, బిజెపి కార్పొరేటర్లు**

**టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిజెపి కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభివృద్ధి పనులు ప్రారంభించిన విషయాన్ని మరిచిపోయారా..?**

**బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్ ఆరోపణ**

ఎల్బీనగర్ 21, మార్చి: జిహెచ్ఎంసి కార్పొరేటర్లకు సమానంగా జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలకు నిధుల పైన సర్వహక్కులు ఉంటాయని బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ తిరుమల్ రెడ్డి, పద్మ నాయక్, జన్నారం విఠల్ రెడ్డిలు ఆరోపించారు. శుక్రవారం వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలోని మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఏరోజైనా ప్రోటో కాలనీ ఉల్లంఘించాడా అని వారు ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గము అభివృద్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించిన సంఘటనలు ఎల్బీనగర్ ప్రజలకు తెలియదా అని గుర్తు చేశారు. జిహెచ్ఎంసి నిధులకు సంబంధించి తాము జిహెచ్ఎంసి కార్పొరేటర్లుగా నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. తమ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇదే విధంగా వ్యవహరించి ఉంటే బిజెపి కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎల్బీనగర్ లో తిరిగే వాళ్ళ అని వారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి



డివిజన్లో వారీగా బిజెపి కాంగ్రెస్ కార్పొరేటర్లతో కలిసి ప్రజల అభివృద్ధి కోసం కలుపుకపోయినా మాట నిజం కాదా అని వారు నిలదీశారు. మనసురాబాద్ డివిజన్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ విషయంలో స్థానిక బిజెపి కార్పొరేటర్కు సమాచారం ఉన్నప్పటికీ రాజకీయాలు చేయడానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాలేదని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను రెండోసారి ఎమ్మెల్యేను అవమానించడానికి ప్రారంభించడానికి వెళ్లారని వారు గుర్తు చేశారు. అట్టి విషయాలను తెలుసుకున్న బి ఆర్ ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడానికి వెళ్తే అధికార కాంగ్రెస్ నాయకులతో లోపాయి కార ఒప్పందాలు కుదుర్చుకున్న బిజెపి కార్పొరేటర్లు పోలీసులతో దాడులు చేయించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎల్బీనగర్ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధికి సహకరించాలని, వీరి తీరును ఎల్బీనగర్ ప్రజలు గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## వివేకానంద మెడికల్ సెంటర్ ఆధ్యాత్మిక కేంద్రం-ఆరోగ్య నిలయం మొత్తంగా ఒక వైద్య ఆలయం.

**నాణ్యమైన వైద్యంతో అందిస్తుంది భారతీయ జీవన తత్వం**


యాదాద్రి వార్త ప్రతినిధి గణేష్ సాగర్

హయత్ నగర్ లోని వివేకానంద మెడికల్ సెంటర్ ని వీరపట్నం రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకారిని సూరంపల్లి హరిదాస్ తదితర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది క్లినిక్ లా లేదు అని ఒక సంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రంగా ఉందని పేర్కొన్నారు. క్లినిక్ లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం, గోఆధారిత సహజమైన వస్తువులు అందుబాటులో ఉంచడమే కాకుండా , ఆరోగ్య ప్రదాత శ్రీ ధన్వంతరి స్వామి దర్శన సౌకర్యం కుటుంబాలకు ఎంతో ధైర్యం చేకూరుస్తుందని అన్నారు. కల్తీ లేని ఫుడ్ ప్రోడక్ట్ ప్రజలకు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నో జిల్లాల నుంచి వస్తున్న పేషెంట్లకు మెడికల్ సెంటర్ ఒక ధైర్యం అని అన్నారు. మెడికల్ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ రమేష్ మీ కొనియాడారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్. రియాల్టర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్., రమేష్ చారి తదితరులు మెడికల్ సెంటర్ ని సందర్శించారు.

## కల్వకుర్తి తిలక్ నగర్ లో దొంగల బీభత్సం



కల్వకుర్తి,మార్చ్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ లో శ్రీను పవర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు పడ్డట్లు కల్వకుర్తి కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే శ్రీను పవర్, తిలక్ నగర్, కల్వకుర్తి పట్టణం నివాసి బుధవారం 20వ తారీకు ఉదయం 10:30 గంటలకి బంధువుల పెళ్లికి వెళ్లి గురువారం రోజు ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టబడి బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు ఆభరణాలు,40 తులాల వెండి ఆభరణాలు,కొంత నగదు గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారనిబాధితుడు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.



## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) మార్చి 21 శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ మరియు పురానణి పేట గౌట్ హై స్కూల్ మరియు కోరుట్ల పట్టణంలోని ఎస్ఎఫ్ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాము, తహసీల్దార్ రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తాజ్ పూర్ గ్రామంలోని 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం

**ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సహకారంతో**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో 10వ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సహకారంతో భువనగిరి పట్టణంలోని పరీక్ష కేంద్రాలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు, ఈ సందర్భంగా (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ చైర్మన్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామంలోని 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు తాజ్ పూర్ నుంచి భువనగిరి పట్టణ కేంద్రంలోని పరీక్ష కేంద్రాలకు ఆ సమయంలో బస్సు సౌకర్యం లేకపోవడం, ఆటో ప్రయాణం చేస్తే ఆటో నిండిన తర్వాతనే ఆటో కదులుతుందని విద్యార్థిని, విద్యార్థుల్లో ఆందోళన పడడం, పరీక్ష కేంద్రానికి సరైన సమయంలో వెళతమా.. లేదా.. అని విద్యార్థుల ఆందోళనను గుర్తించి, విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్ష కేంద్రానికి ఆటోల ద్వారా ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించానని తెలిపారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తాజ్ పూర్ గ్రామ విద్యార్థిని విద్యార్థులారా.! పరీక్ష కేంద్రానికి అరగంట ముందే తీసుకువెళ్తాం, పరీక్షల్లో ఉత్తీర్ణులై మీరు కలలు కన్నా పై చదువులను అభ్యసించి, మీరు కోరుకున్న భవిష్యత్తును ఉజ్వల భవిష్యత్తుగా మార్చుకొని ఉన్నతులుగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 21భారతీయ జనతా పార్టీ మైతాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ దుంపల రాజారెడ్డి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గురు వారం రోజున ఉచితంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. గ్రామ బిజెపి అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థులు మంచిగా చదువుకొని అన్ని సబ్జెక్టులలో రాణించి ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజనాల మధు కుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ, బూత్ అధ్యక్షులు ఎనగందుల రాకేష్, సీనియర్ నాయకులు శివనీతి కిష్టయ్య, దేశవేని శ్రీనివాస్, శివనీతి అమరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తక్షణమే ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్లను విడుదల చేయాలని ఓయూలో ర్యాలీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 21 ...రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో భారీ ర్యాలీ నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.



## ఘనంగా బిజెపి నేత రాజేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- అభిమానులు గజమాలతో శుభాకాంక్షల వెల్లువ**



కల్వకుర్తి ఊర్కొండ మార్చ్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల అధ్యక్షులు కె .రాజేందర్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను ఊర్కొండ మండలం హనుమాన్ కమాన్ వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు అధ్యక్షుడిని గజమాల, శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం అధ్యక్షులు, హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తన పై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజును ఇంత ఘనంగా నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, బూతు అధ్యక్షులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## సింగారావుపేట, భూపతిపూర్ గ్రామాలలో పోలం బాట కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ (శంకర్ తిరుమల) మార్చి 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావుపేట మరియు భూపతిపూర్ గ్రామాల్లో పోలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సింధూర్ శర్మ, ఏఈ రాయికల్ నవీన్ తుమ్మల, ఏఈ వడ్డేలింగాపూర్ రాజేశం, సబ్ ఇంజినీర్లు సంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎడిఈ మరియు ఏఈ లు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్ల అమరిక అవసరం విద్యుత్ సామగ్రిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు: చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను రైతు మిత్ర వాహనం ద్వారా మాత్రమే విద్యుత్ శాఖ మార్పిడి చేస్తుంది, దీని కోసం ఎవరికీ డబ్బు ఇవ్వనవసరం లేదని రైతులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్లు సంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన మహిళా కార్పొరేటర్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం... శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 21... ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం గిరిజన మహిళా కార్పొరేటర్ పై బి ఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలు ఖండిస్తూ తనని వెంటనే బి ఆర్ఎస్ పార్టీ మరియు ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ కుమార్ డిమాండ్ చేశారు.



## పదవ తరగతి పరీక్షలు 12 కేంద్రాలలో ప్రారంభం

మిర్యాలగూడ మార్చి 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎస్సి పరీక్షలు 12 పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం ప్రారంభమాయ్యాయి. ఎలాంటి అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. ఆయా పరీక్ష కేంద్రాల్లో సుమారు 2737 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2732 మంది హాజరయ్యారు, ఐదుగురు గైర్ హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోగా ఆయా కేంద్రాల గేటు వద్ద పరీక్ష సిబ్బంది, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో జీరాక్స్ సెంటర్ లు మూసి ఉంచిచారు. డిఎస్పీ కె. రాజశేఖరరాజు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తూ నిర్వహించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య పనులు మునిసిపల్ అధికారులు చేపట్టారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు.



## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్

మిర్యాలగూడ మార్చి 21:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా తరగతి గదులను తిరిగి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స శిబిరంలో ఓఆర్ఎస్ పాకెట్లు ఉన్నాయా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవాలందించాలని ఆయన కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ప్రధానో పాధ్యాయులు ధర్మానాయక్ లున్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

మందమర్రి మార్చి 21: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పది పరీక్షలు పట్టణంలో,మండలంలోని రామకృష్ణాపూర్ లో ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. తొలి రోజు శుక్రవారం ప్రథమ భాష పరీక్షకు పట్టణంలో, మండలంలో ఏర్పాటు చేసిన 5 పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకొని వారి హాల్ టికెట్ నెంబర్లను ,పరీక్ష కేంద్రంలోని గదులను సరి చూసుకున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాలకు అనుమతించారు. పట్టణంలో తవక్కల్ పాఠశాల, సింగరేణి ఉన్నత పాఠశాల, కార్మెల్ ఉన్నత పాఠశాల, రామకృష్ణాపూర్ లోని తవక్కల్ పాఠశాల, బ్లెస్డ్ ఆల్ఫోన్సా కాన్వెంట్ స్కూల్ పరీక్ష కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 913 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి దత్తుమూర్తి తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, వైద్య సేవలు అందుబాటులో ఉంచామని వివరించారు. ఇదిలా ఉండగా పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. పది పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పరీక్షలు ముగిసే సమయం వరకు పట్టణంలోని జీరాక్స్ సెంటర్లను మూసి ఉంచారు.



## రైతులు పంట మార్పిడి పద్ధతులు పాటించాలి

### -ఏడిఎ బానోత్ ప్రసాద్ -

మందమర్రి మార్చి 21: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో పంట మార్పిడి విధానాలు పాటించి అది గదికి పడి సాధించాలని చెన్నూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భానోత్ ప్రసాద్ కోరారు. మండలంలోని మామిడిగట్టు గ్రామంలో శుక్రవారం పెంట మార్పిడి విధానంపై గ్రామ రైతులకు అవగాహన కలిగించారు. పంట మార్పిడి ప్రయోజనాలు, పంట మార్పిడి, పప్పు ధాన్యాల సాగు విధానాలపై రైతులకు అవగాహన కలిపించారు. ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేసినప్పుడు కలిగే ప్రయోజనాలను వివరించి ప్రభుత్వ సబ్సిడీ, మద్దతు ధర తదితరాలపై వివరించారు. ఆనంతరం వ్యవసాయ యాంత్రీకరణ పథకం, పంటల నమోదు, వరి తో పాటు వివిధ పంటలపై వచ్చు చీడపీడలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, ఉద్యాన అధికారి కల్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, అజయ్, మాజీ సర్పంచ్ కోట రాయలింగు, మాజి ఉప సర్పంచ్ సత్తయ్య, రైతులు గజ్జె రాజేష్, దుర్గం లింగయ్య, శంకరయ్య, లక్ష్మణ్, పోశం లు పాల్గొన్నారు.



1 రైల్వే గేటు తెరుచుకోవడంతో యదాతదంగా నడుస్తున్న వాహనాలు

## తెరుచుకున్న క్యాతనపల్లి రైల్వే గేటు

### -తీరిన కష్టాలు -

మందమర్రి మార్చి 21: వార్త మిర్రర్ ప్రతినిధి

రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి రైల్వే గేటు శుక్రవారం తెరుచుకుంది.

రైల్వే ట్రాక్ లైన్ మరమ్మత్తులు నిర్వహణ కోసం రైల్వే గేటును ఈ నెల 19 నుంచి 29 వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు మార్చి 18న ఆదేశాలు జారి చేయగా గత రెండు రోజులుగా రైల్వే గేట్ మూసి ఉండటంతో పట్టణ ప్రజలు మంచిర్యాలకు వెళ్లాలంటే అమరవాది, రాజీవ్ నగర్, హమాలివాడ మీదుగా మంచిర్యాలకు చేరుకొని తమ పనులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా 10 రోజుల పాటు రైల్వే గేట్ మూసి వేస్తామని రైల్వే అధికారులు ప్రకటించినప్పటికీ 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల ఇబ్బందులు తొలగించి రైల్వే గేటు కష్టాలు తీర్చాలని అదికారులు రైల్వే గేటు తెరిచినట్లు సమాచారం. పదో తరగతి పరీక్షల అనంతరం మరోసారి రైల్వే ట్రాక్ పనులు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షల అనంతరం మరోసారి గేటు మూసివేసే అవకాశాలు ఉన్నాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ముదిరాజ్ హక్కుల కోసం సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ముదిరాజ్ లకు రావాల్సిన హక్కులు, పదవుల కోసం, రాజ్యాంగం పరంగా జరిగే హక్కుల కోసం ఈ నెల 23 నాడు గచ్చిబౌలి లో నిర్వహించతలపెట్టిన సమరబేరి పోస్టర్ ను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ముదిరాజ్ చైతన్య వేదిక సభ్యులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ లో గల రాయదుర్గం లో ముదిరాజ్ కులసంఘం పెద్దల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన రాజకీయ, ఆర్థిక హక్కులు దక్కాల్సిన అవసరం ఎంతో ఉందని, ముదిరాజ్‌లకు రాజ్యాంగా పరంగా రావలసిన వాటా ఇప్పటికీ సాధించబడలేదని ముదిరాజ్ నాయకులు అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, ముదిరాజ్ కులాన్ని బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చాలి, అలాగే ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ.2,000 కోట్లు కేటాయించి నిరుద్యోగ యువత, మహిళలకు ఆర్థిక సహాయం అందించాలి అనే మా ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు కోసం కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. ముదిరాజ్ వర్గానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని రేపు గచ్చిబౌలి జంక్షన్, ఎస్ వి కె మెయిన్ హాల్ జరిగే సమావేశానికి అందరూ ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కులస్తుల%శీ%దరు హాజరై, మన హక్కుల కోసం సంఘీభావం



తెలియజేయాలని కోరారు.మియాపూర్ లో......ఈ నెల 23 నాడు గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ముదిరాజ్ ల హక్కుల సమరభేరి పోస్టర్ ను మియాపూర్ లో ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులతో కల్సి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్,రవిముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, ప్రభు ముదిరాజ్ పాల్గొన్నారు.



## కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్

కొండాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమంఆసుపత్రులలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోడాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓకామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరిండెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్‌లో కాయకల్ప్ అసెస్‌మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ, డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు ఈ నెల 22న పాదయాత్ర

### సీపీఎమ్ నేతలు మల్లేష్, వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ మార్చి 21:-( వార్త మిర్రర్) సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఈ నెల 22న చేపట్టే పాదయాత్ర విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు డి. మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి. వెంకటేశ్వర్లు కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి బైపాస్ రోడ్డులో నాలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు ఆయా జంక్షన్ల వద్ద జరుగుతు ఉన్నాయన్నారు. అనేకమంది సామాన్య ప్రజానీకం వారి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. నిరసిస్తూ రేపు ఉదయం 9 గంటలకు వై జంక్షన్ నుండిఈదులగూడెం సుందరయ్య విగ్రహం వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయడానికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఉదయం 8:30 నిమిషాల లోపు ఎర్రచొక్కాలు ధరించి పార్టీ ఆఫీసుకు చేరుకోవాలన్నారు.



## బీసీ సంక్షేమ భవనాలకు అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలి.

కల్వకుర్తి మార్చ్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:-గౌరవ తెలంగాణ రాష్ట్ర "బీసీ సంక్షేమ శాఖ మంత్రి-పొన్నం ప్రభాకర్ ని తన నివాసంలో కలిసి బీసీ విద్యార్థుల హాస్టల్ అద్దె బకాయిలను తక్షణమే చెల్లించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుంచి బీసీ సంక్షేమ హాస్టళ్లకు మరియు గురుకుల పాఠశాలలకు అద్దె భవనాలలో నిర్వహించడం కారణంగా వేల కోట్ల రూపాయలు అద్దె బకాయి ఉన్నందున భవన యజమానులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఒక అడుగు ముందుకు వేసి యజమానులు భవనాలకు తాళాలు వేసి విద్యార్థులను బయటకు పంపించి వేస్తున్నారని ఇది తీవ్రంగా పరిగణించే అంశమని బిజెపి నాయకులు రాజు నేత తెలిపారు. ఢిల్లీ నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి ఎంపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాలతో, ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్,మలిదశ తెలంగాణ ఉద్యమకారులు బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెఱుకు మణికంఠ బీసీ సంక్షేమ సంఘం నాయకులు బాలస్వామి కరుణాకర్,అయోధ్య మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.భవనాల యజమానులు అనునిత్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థులు చదువుకునే దేవాలయాలకు తాళాలు వేస్తున్నారని ఇది చాలా ఇబ్బందికరమైన విషయం అని రాజు నేత తెలిపారు.వెంటనే అద్దె బకాయిలను చెల్లించే విషయం మీద రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిధులను కేటాయించి వెంటనే విడుదల చేయకపోతే హాస్టల్లో ఉండే వేలాదిమంది విద్యార్థులను తీసుకొని మహాత్మ జ్యోతిబాపూలే భవన్ గతంలో ప్రగతిభవన్ ముట్టడిస్తామని లేదా ఎమ్మెల్యే క్వార్టర్స్ లలో విద్యార్థులను తీసుకొచ్చి ఉంచుతామని ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు జరుపుతామని రాజు నేత తెలిపారు.



## ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

మియాపూర్ వార్త మిర్రర్ : ముదిరాజ్ కులస్తులు అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతారనే ప్రచారంలో భాగంగా అసెంబ్లీ కీ బయలు దేరుతారన్న సమాచారం తో మియాపూర్ డివిజన్ కు చెందిన ముదిరాజ్ నాయకులను మియాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించిన అనంతరం సొంత పూచికోత్తు పై వదిలేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, దయానంద్ ముదిరాజ్, రవి ముదిరాజ్, ప్రభు ముదిరాజ్, పాల్గొన్నారు.



## పుస్తక పఠనం వల్ల విషయ పరిజ్ఞానం తో పాటు విజ్ఞానం అందుతుంది

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి, డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి21 :-( వార్త మిర్రర్)

పుస్తక పఠనంతోనే విషయ పరిజ్ఞానం అందుతుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ,డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు నవ తెలంగాణ పబ్లికేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో ఏర్పాటుచేసిన నవ తెలంగాణ పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం చదవడం అలవాటు చేసుకోవడం వల్ల విషయ పరిజ్ఞానంతో పాటు విజ్ఞానం అందుతుందని చెప్పారు. గతంలో మేధావులు పుస్తకాలను చదివివారని వాటి ద్వారా నేర్చుకున్న విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరిచే వాళ్ళని చెప్పారు. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక పుస్తక పఠనం మర్చిపోయారని చెప్పారు. గూగుల్ యాప్ ద్వారా అన్ని విషయాలను క్లుప్తంగా తెలుసుకుంటున్నారని, దాని ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోలేకపోతున్నారని చెప్పారు. పుస్తకాలలోనే పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు ఉపయోగపడే పుస్తకాలు నవతెలంగాణ దొరుకుతాయన్నారు. యువకులకు నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, ఎండి అంజాద్, లక్ష్మీనారాయణ, డా. జె రాజు, కిరణమ్మాయి, మాధవ రెడ్డి, నవతెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఎండి ఆయూబ్, డివిజన్ ఇంచార్జీ చాడ శ్రీనివాస్ రెడ్డి రిపోర్టర్ వాడ పల్లి రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, బుక్ హౌస్ ఇంచార్జీ రఘువరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన పై హర్షం:

### - మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

కల్వకుర్తి మార్చ్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేయడం హర్షించదగిన విషయమని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం చాలా గొప్ప విషయమని ఇది ఏ సీఎం వల్ల కాలేదని, కేవలం మన ప్రాంతానికి చెందిన మన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు.ఒక పట్టుదల నిబద్ధత, చట్టబద్ధత తీసుకొచ్చినటువంటి ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు,పోరాటాలు చేస్తున్న గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని పట్టీ పట్టనట్టుగా చూస్తూ కూర్చున్నారే తప్ప ఏలాంటి కులగణన,వర్గీకరణ చేయలేదని ఎవరి వల్ల సాధ్యం కానిది ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి చేసి చూపించాడని అన్నారు.గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించి ప్రజలకు చేసింది ఏమీ లేదు. కానీ నువ్వు ఇప్పుడు కులగణన పేరుతో మోసం చేసిందని అంటున్నావ్, కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కుల గణన జరిగింది,కానీ కెసిఆర్ నువ్వుఏమంటున్నావు కులగనన గా జరగలేదని అంటున్నావ్ నీ పాలనలో ఏం జరిగింది. అంటూ హెచ్చరించారు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవుడు కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 21...

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా మెట్టుగూడ డివిజన్ బీజేపీ శ్రేణులు శామీర్ పేట్ లోని వారి నివాసం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా నాయకులు దేవుడు కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు వేణు తోపాటు పలువురు ఎంపీ ఈటెలకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆస్తి పన్ను చెల్లించకుంటే అభివృద్ధి కుంటుపడుతోంది

మిర్యాలగూడ మార్చి 21:- (వార్త మిర్రర్)ప్రజలు ఆస్తి పన్ను చెల్లించకుంటే మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు సుమారు 10నుండి 15 కోట్ల రూపాయలు రాకుండా పోతాయని అభివృద్ధి కుంటు పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.అమిత్ నారాయణ్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ%శ్‌% ఛాంబర్ లో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మిర్యాలగూడ మున్సిపాటికి సుమారు 9 కోట్లరూపాయలు ఆస్తి పన్ను వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ ఏడాదిఇప్పటివరకు 7 కోట్ల రూపాయలు వసూలు చేశారని కనీసం మరో 3కోట్ల రూపాయలు వసూలు చేస్తే నిధులు రూ. 10 కోట్ల నుండి 15 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆస్తి పన్ను చెల్లించకుంటే నిధులు రాకుండా పోతాయని పట్టణ అభివృద్ధి ఆగిపోతుందని ఆయన అన్నారు. పన్నులు చెల్లించని వారు నీటి సరఫరా, పారిశుద్ధ్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని అడిగే నైతిక హక్కు కోల్పోతారని %ఖుఎ%ఆయన అన్నారు. పనులు ప్రజలు అర్థం చేసుకుని పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.



## రజకులు సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలి

### రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 21

తెలంగాణ రజక సంఘం గ్రామస్థాయి చైతన్య సదస్సులలో భాగంగా రాయికల్ మండలం భూపతిపూర్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లాడుతూ... గ్రామాలలో రజకులు సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని ప్రభుత్వం రజకుల సమస్యలను పరిష్కరించాలని బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించినప్పటికీ 250 కోట్లు కేటాయించటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రజక కార్పొరేషన్ కి పాలకవర్గాన్ని నియమించాలని, నిధులు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజక సాయిధ పోరాట వీరనారి ఐలమ్మ పోరాట పటిమను అలవర్చుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్స్, ఎంపీటీసీ, సర్పంచ్ గా పోటీ చేయాలని సూచించారు. మడేలేశ్వర స్వామి దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బండపల్లి మల్లేశ్వరి, బొడ్డుపల్లి జగన్, అలువాలా హన్మాండ్లు, కదుర్క గంగరాజం, విజయ్ కుమార్, రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్ఆర్ బోర్ వెల్స్ లో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు

### మానవరహితంగా పని చేసే రిగ్గులకు రూపకల్పన

### -హర్షం వ్యక్తం చేస్తున్న రిగ్గు ఓనర్స్ అసోషియేషన్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 21...

బోర్ బండి పని అంటే ఎంత కష్టమో... ఎంత శ్రమో అందరికీ తెలిసిందే. ఆ పని భారం పూర్తిగా తగ్గించేందుకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అతి త్వరలో కెఎల్ఆర్ ఇండస్ట్రీస్ నుంచి అత్యాధుని సాంకేతిక పరిజ్ఞానంతో మానవరహిత బోర్ వెల్స్ అందుబాటులోకి రానున్నాయి.తుక్కుగూడ కార్యాలయంలో రిగ్గు ఓనర్స్ అసోషియేషన్ తో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.బోర్ బండిపై పని చేసేందుకు నేటి యువత ఆసక్తి చూపటం లేదని దృష్టికి తెచ్చారు అసోషియేషన్ అధ్యక్షులు అంజిరెడ్డి.అనేక సమస్యలను విన్న కిచ్చెన్న... వాల్టా చట్టం సవరణలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.కమర్షయల్, ఇండస్ట్రీస్, ఇళ్లకు బోర్లు వేసుకుంటే ఇబ్బందులు లేకుండా చట్టంలో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని లక్ష్మారెడ్డి తెలిపారు.మ్యాన్ పవర్ ఇబ్బందులు లేకుండా ఆటోమేటిక్ గా రిగ్గు మొత్తం నడిచే డిజైన్ కెఎల్ఆర్ ఇండస్ట్రీస్ లో రూపకల్పన జరుగుతుందని చెప్పారు.బటన్ నొక్కితే ఆటోమేటిక్ గా రాడ్స్ చేంజిగ్, డ్రిల్లింగ్ జరిగే అత్యాధునిక రిగ్స్ ను ఓనర్స్ కు మ్యాన్ పవర్ ఇబ్బందులు లేకుండా కస్టమర్ కు సైతం తక్కువ ఖర్చుతో త్వరగా పని పూర్తి అయ్యేలా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో బోర్ వెల్స్ అందుబాటులోకి వస్తే బాగుంటుందని రిగ్గు ఓనర్స్ అసోషియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం. గత ప్రభుత్వ అనవాతీనే కోనసాగింపు

### ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలు పై స్పష్టత కరువు

### యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యం ఎస్.ఎఫ్.ఐ




కొండ మల్లేపల్లి మార్చి 21 వార్త మిర్రర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ హైదరాబాద్ రోడ్ మీద మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రాలను దాహనం చేసి,నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్. మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని రామావత్ లక్ష్మణ్ నాయక్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57% ఇది గత బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే స్వల్పంగా(0.2%) పెంచిందని ప్రకటించారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 21,292 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 23,108 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యయే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు. చేస్తామని చెప్పినది. కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 450 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా యూనివర్సిటీకి (100 కోట్లు), మహిళా యూనివర్సిటీ(550 కోట్లు), కాకతీయ (50కోట్లు), డా బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (25 కోట్లు), పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ, తెలంగాణ, మహాత్మగాంధీ, శాతవాహన , పాలమూరు యూనివర్సిటీలకు ( 35 కోట్లు) చొప్పున కేటాయించారు. ఈ నిధులతో యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు.ప్రజా ప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ఈ నిధులతో ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియాకు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం. 1000 కోట్లు నిధులు నిర్వహణ కోసం, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం మొత్తం ఈ బడ్జెట్లో 450కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హర్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు. ఇప్పటికే రాష్ట్రంలో 662 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. స్వయంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ వీటి అభివృద్ధి కోసం మాత్రం ఎలాంటి నిధులు ఇవ్వలేదు.40% డైట్ ఛార్జీలు పెంచామని ఘనంగా చెబుతున్న ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో మాత్రం అసలు ఈ మెనూ అమలు చేయడం లేదని అన్నారు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 8,258 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.57% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు జొన్నలగడ్డ చరణ్,రామావత్ శ్రీరామ్,సాయి రామ్,శరత్, విజయ్,జిల్ల కళ్యాణ్,శివాజీ,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ అండ్ ఇంటెన్సివ్ లీడర్ షిప్ బూట్ కాన్




సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 21... హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ హెచ్ సి డిసి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ ఓ ఐ ఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం సహకారంతో " ఓర్స్ 13 పేరుతో %-% ఐదు రోజుల పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ అండ్ ఇంటెన్సివ్ లీడర్షిప్ బూట్క్యాంప్ విజయవంతంగా ముగింపు హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ ఉస్మానియా విశ్వవిద్యాలయం సంయుక్తంగా విదేశీ విద్యార్థుల కోసం ఐదు రోజుల "పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ %ఢ% ఇంటెన్సివ్ లీడర్షిప్ బూట్క్యాంప్"ను 17 నుండి 21 మార్చి 2025 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం సి ఎఫ్ ఆర్ డి భవనంలోని %వ%-క్లాస్రూమ్, హెచ్సిడిసి కార్యాలయంలో ప్రతిరోజూ మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు జరిగింది.ఈ కార్యక్రమానికి హెచ్సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీ.వి. రంజని, ఓఐఏ ప్రొఫెసర్ బి. విజయ, ఓఐఏ డైరెక్టర్లు డాక్టర్ ఏ. నాగేశ్వర్ రావు, డాక్టర్ ఎం.ఏ. హమీద్, హెచ్సీడీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి, అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్, కన్స్టిట్యూయెంట్ కాలేజీల నుంచి పీజీ, పీహెచ్డీ చదువుతున్న విదేశీ విద్యార్థులు హాజరయ్యారు.ఈ బూట్క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారి వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధిని కలిగించడమే. ప్రస్తుత ప్రతిస్పర్థా గల యుగంలో ఉన్నతమైన నాయకత్వ లక్షణాలు, నిర్ణయాత్మకత, అంతర్జాతీయ ఆలోచన దృక్పథం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం.ఈ ఐదు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు కింది అంశాలపై లోతైన ఇంటరాక్టివ్ లెర్నింగ్ అనుభవాన్ని పొందారు: భయాన్ని అధిగమించి పబ్లిక్ స్పీకింగ్లో ప్రావీణ్యం, స్పష్టతతో మాట్లాడటం అండ్ శ్రోతలను ప్రభావితం చేయడం, నాయకత్వ కమ్యూనికేషన్ అండ్ ప్రభావాన్ని పెంపొందించడం, సాహసోపేతంగా ఆలోచించడం అండ్ సవాళ్లను అధిగమించడం, నాయకత్వాన్ని కార్యరూపం దాల్చడం అండ్, భవిష్యత్కు మార్గదర్శనం ప్రొఫెసర్ సీ.వి. రంజని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రొఫెసర్ బి. విజయ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి పబ్లిక్ స్పీకింగ్ శిక్షణ ద్వారా స్ఫూర్తిని పొందడం, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, భవిష్యత్తులో అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు.డాక్టర్ ఏ. నాగేశ్వర్ రావు, డాక్టర్ ఎం.ఏ. హమీద్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో ఈ నైపుణ్యాలను వినియోగించుకోవడం ద్వారా వారు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని సూచించారు.డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని, నాయకత్వ లక్షణాలను సాధించేందుకు అడ్డంకులను అధిగమించాలని ప్రేరేపించారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల నుంచి అభిప్రాయాలు సేకరించి, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు.

## మైనర్లకు ద్విచక్ర వాహనాలను ప్రోత్సహించవద్దనితల్లిదండ్రులకు సూచన

### మైనర్లు ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ శబ్దాలు చేస్తే శిక్ష తప్పదు

### దేవరకొండ సీఐ నరసింహులు మైనర్లకు వార్నింగ్




దేవరకొండ మార్చి 21 వార్తా మిర్రర్ :మైనర్ లు బైక్ నడిపి ప్రమాదాలకు కారణమైతే పేరెంట్స్ తో పాటు వాహన యజమాని జైలుకు వెళ్ళక తప్పదని దేవరకొండ సీఐ నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరచు మైనర్ లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని అని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని పేరెంట్స్ కు హితవు పలికారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలిపారు. మైనర్లు ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ శబ్దాలు చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించినట్టు ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పరీక్ష కేంద్రాల వద్ద రద్దీ ప్రదేశాలలో ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలు నడిపి చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేలా చట్టాలు ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం ఇగ్నిటి 2కె25 %-% జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సదస్సు ఘనంగా ప్రారంభం







సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 21.. ఉస్మానియా విశ్వవిద్యాలయం మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇగ్నిటీ 2కే 25 పై జాతీయ స్థాయి మైనింగ్ సాంకేతిక సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మైనింగ్ మరియు విద్యా రంగాల నుండి పలువురు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి శ్రీ ఎన్. బలరాం, ఐఆర్ఎస్, ఛైర్మన్ అండ్,మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఘనంగా ప్రారంభించారు. ఆయన "విద్య" శక్తివంతమైన సాధనమని, అది జీవితాన్ని ఎలా మారుస్తుందో వివరించారు. అదేవిధంగా మైనింగ్ విద్యార్థులకు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. గౌరవ అతిథి శ్రీ ఎస్.డి. ఎం. సుభాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), మైనింగ్ రంగంలో ఆవిష్కరణలు, సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శివకుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ %ఢ% హెడ్ ఆఫ్ మైనింగ్, ప్రొఫెసర్ మంగు, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ కె. శ్రీనివాస్, చైర్ ప్రొఫెసర్, శ్రీ ఎ. పుల్లయ్య గారు, కార్యదర్శి, మరియు డాక్టర్ కె.వి. శంకర్, చైర్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు డీప్ సీ మైనింగ్, అండర్గ్రౌండ్ మైనింగ్ ఆపరేషన్స్, సర్ఫేస్ మైనింగ్ ఆపరేషన్స్, షాఫ్ట్ వర్కింగ్ తదితర అంశాలపై అవిష్కరణలు, మోడళ్లు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాన్ని, పరిశోధనాత్మకతను, పరిశ్రమలతో అనుసంధానాన్ని ప్రతిబింబించాయి.మైనింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, పరిశ్రమ భాగస్వాములు ప్రత్యేకించి ఎస్ సి సి ఎల్ సింగరేణి కాలరీస్ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇగ్నిటీ 2కె25 విద్య, పరిశ్రమ మధ్య అవగాహన పెంచే వేదికగా, సాంకేతిక చర్చలకు కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో డాక్టర్ బి. ప్రసాద్ (అడ్జంక్ట్ ఫ్యాకల్టీ), డాక్టర్ ఎం. సతీష్ కుమార్, ఈ. శ్రీనివాస్, జి. రమేష్, కె. అభిరాం - ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ ముఖ్య పాత్ర వహించారు.ఈ కార్యక్రమానికి రూసా-ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఎస్ సి సి ఎల్, బి జి ఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్, మిడ్వెస్ట్ గ్రానైట్స్, సోలార్ ఎక్స్ప్లోసివ్స్, వెన్సార్, ఏఎంఆర్, డిసిఎస్ లిమిటెడ్, ఎన్ఎండిసి జి. సుధాకర్ రెడ్డి- పద్మావతి కోల్ ట్రాన్స్పోర్ట్ వంటి సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరించాయి.